మైలార్‌దేవ్‌పల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్ తదితరులు

రాజేంద్రనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ తదితరులు

అంబేద్కర్ అడుగు జాడలో నడవాలి

- వాడవాడలా పూల మాల వేసి నివాళి
- ప్రపంచానికే ఆదర్శం భారత రాజ్యాంగం

మహేశ్వరం/రాజేంద్రనగర్ జోన్ బృందాలు, డిసెంబర్ 6: అంబేద్కర్ అడుగు జాడలో ప్రతి ఒక్కరూ నడవాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్నోళ్ల చంద్రయ్య ముదిరాజ్ తెలిపారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమసమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ ఎన్నో పోరాటాలు చేసి ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించిన నాయకుడు అని తెలిపారు. నేడు ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే ప్రభుత్వాలు నడుస్తున్నాయని చెప్పారు. ఆయన ఒక ఆర్థిక, సామాజిక, రాజకీయ సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొని మనకు భారత రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతమైన నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాఘవేందర్, అంబేద్కర్ సంఘం నాయకుడు సంజీవ, మహేందర్, ప్రవీణ్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

- అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు పలుగుచెరువు మహేశ్ ఆధ్వర్యంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అర్చన జయప్రకాశ్, సంగీత గౌరీశంకర్, తోకల శ్రీనివాస్‌రెడ్డి, మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, జయంతి ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు జీవన్‌దాస్, సలహాదారులు వరం నరసింహ, పోతురాజు యాదయ్య, క్యాసారం శంకర్, కోరని బాలరాజ్, కోరని డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.
- భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఎన్టీఆర్‌నగర్ చౌరస్తాలో అల్లేటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలుక ఉపేందర్‌రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్ఞానేశ్వర్ యాదవ్, పెద్దపూర సైదులు, రాజు నాయక్, సలీమ్, భాస్కర్‌నాయక్, విజయ్, రాజు, మహేశ్ తదితరులు ఉన్నారు.
- డా.బీఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్ సరూర్‌నగర్ డివిజన్ అంబేద్కర్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. లోడి నర్సింహ గౌడ్, నర్సింగ్‌రావు, రామ్‌చందర్, దుర్గయ్య, మూర్తి, గోపాల్ తదితరులు ఉన్నారు.
- బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మైలార్‌దేవ్‌పల్లిలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్, సరికొండ వెంకటేశ్, గుమ్మడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.
- మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ గున్నాల అమరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహ పూలమాల వేసి నివాళులర్పించారు. నార్సింగి సింగిల్ విండో చైర్మన్ తోలుకట్టే కృష్ణ, నాయకులు గండయ్య, సంతోష్‌కుమార్, శ్రీనివాస్, ప్రకాశ్‌గౌడ్, భిక్షపతి, రాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.
- అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కందుకూరు మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి సంఘం నాయకులు గాదె కుమార్, గాదె సత్తయ్యతో పాటు దాసర్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, సర్పంచ్ బాలమణి, శేఖర్, బాల్‌రాజ్, రాంచందర్, శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.
- గొల్లపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. గొల్లపల్లి వార్డు కౌన్సిలర్ చెన్న అశోక్, బీఆర్ఎస్ నాయకులు చిక్కిరి శేఖర్, ప్రవీణ్, చెన్నం సతీశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.
- శంషాబాద్ మండలంలోని కేబిదొడ్డి గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు, నాయకులు మల్లికార్జున్, నజీరుద్దీన్, చంద్రశేఖర్, గోపాల్, అచ్యుత్‌కుమార్, ప్రభాకర్, నవీన్, కుమార్, యాదయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా.. సమస్యలు పరిష్కరిస్తా..

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, నాయకులు కార్తీక్, దీక్షిత్‌రెడ్డి, ప్రశాంత్ చారి, తదితరులు

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సొసైటీ నాయకులు

కందుకూరు, డిసెంబర్ 6: ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. బుధవారం మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, కాసోజు ప్రశాంత్‌చారి, ఎగ్గిడి గణేశ్, రామకృష్ణ, శ్యామ్ బాబు, అగర్‌మియగూడ మాజీ ఉప సర్పంచ్ వడ్డెపల్లి రేవంత్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు సామ మహేందర్‌రెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, దేవీలాల్, అంజిరెడ్డి, జంగారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రవీందర్, అబీబ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఎంతో కష్టపడి గెలిపించిన వారందరి రుణం తీర్చుకుంటానని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కారిస్తానని తెలిపారు. ఆమెను కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కును చెల్లించుకున్న ముస్లిం నాయకులు

మహేశ్వరం, డిసెంబర్ 6: మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించడంతో బుధవారం కర్ణాటకలోని గుల్బర్గాలో ముస్లిం నాయకులు ప్రత్యేక పూజలను నిర్వహించి తమ మొక్కులను చెల్లించారు. ఈ కార్యక్రమంలో మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎంఏ సమీర్, తుక్కుగూడ మున్సిపాలిటీ మైనారిటీ అధ్యక్షుడు ఎండీ బషీర్, కౌన్సిలర్ తేజస్విని శ్రీకాంత్‌గౌడ్, మత గురువులు సయ్యద్ సాబేర్, హుస్సేన్, తాతూజీ నాయకులు ప్రబాకర్ చారి, శ్రీకాంత్‌గౌడ్, రాజేందర్, యాదగిరిరెడ్డి, రాజ్‌కుమార్, సురేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలుపొందిన సబితాఇంద్రారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ మహిళా విభాగం మాజీ ఉపాధ్యక్షురాలు, ప్రసన్నంజనేయ స్వామి ఆయల మాజీ డైరెక్టర్ మారం సుజాతారెడ్డి తదితరులు. – ఆర్కేపురం, డిసెంబర్ 6

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL. JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR

O.S. No 694 of 2020

Between:
Ch. Manjula .. Plaintiff
AND
Akanti Anil & Others ...Defendants
To
1. Akanti Anil, S/o A. Chakrapani Aged about 54 years, Occ: Business, R/o H.No. 23-5-1072, Gowlipura, Charminar. Hyderabad
2. Syed Omar, S/o Syed Rafeeq, Aged about 30 years, Occ: Business. R/o H.No.18-12-418/D/9/2/A, Hafeez Baba Nagar, Bandlaguda, Hyderabad.
3. Samrin Fatima, D/o Mohd. Muqee muddin, Aged about 52 years, Occ: Business; R/o H.No.6-3-597/D/3, Anandnagar Colony, Khairatabad, Hyderabad (Defendant Nos.1,5 & 7)

Please take notice that the above named Plaintiff filed the suit for declaration and perpetual injunction in respect of the suit schedule properties therein. The case is posted to 14.12.2023 you are hereby directed to appear before the Hon'ble Court on that day at 10.30 a.m. either in person or through Advocate. Otherwise the matter will be decided exparte.

//BY THE ORDER OF THE HON'BLE COURT//

M/s. **D.Mani Kumar.** Advocate,G-1, CETS, Apt.Chaitanyapuri, Hyderabad-500 060. Cell: 9848081775 **Email:manikumar.adv@gmail.com**

(Counsel for the Plaintiff)

Date: 6-12-2023, Hyderabad

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

బండ్లగూడ, డిసెంబర్ 6 : రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేసి గెలుపొందిన ప్రకాశ్‌గౌడ్ బుధవారం కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు.

మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ గ్రంథాలయ ఇన్‌చార్జి పచ్చ శ్రీనివాస్, ఉమారెడ్డి, నాని, శ్రీకాంత్, తదితరులు. – బండ్లగూడ, డిసెంబర్ 6

సత్తాచాటిన సిప్ అబాకస్ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న నిర్వాహకురాలు కె.సంధ్యారాణి

ఆర్కేపురం, డిసెంబర్ 6 : ఇటీవల భారతదేశంలో అతిపెద్ద నైపుణ్యాభివృద్ధి సంస్థ సిప్ అకాడమీ నిర్వహించిన జాతీయ స్థాయి అబాకస్ పోటీలో 23 రాష్ట్రాల నుంచి రికార్డు స్థాయిలో 4700 విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. కేవలం 11 నిమిషాల్లో 300 లెక్కలు చేయాల్సి ఉంటుంది. సిప్ అబాకస్ వాసవి కాలనీ విద్యార్థులు సత్తా చాటి, మానవ కాలిక్యులేటర్లుగా నిరూపించుకున్నారు. వివిధ విభాగంలో 10 ట్రోఫీలు గెలుచుకున్నారు. అన్విక్‌రెడ్డి 1వ రన్నరప్‌గా నిలువగా, హరిణి, అభినవ్‌తేజ్, సహస్ర 2వ రన్నరప్‌గా, వేదాంత్‌రెడ్డి, హవిషా రమణి, కార్తికేయ, ధీరజ్, విధిత్ సాయి వెన్ను, ఆశిష్ 3వ రన్నరప్‌గా నిలిచారు.

విగ్రహ ప్రతిష్ఠాపన.. ప్రత్యేక పూజలు

శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామ సర్పంచ్ కోడూరి నర్సమ్మ, ఉప సర్పంచ్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో భక్తాంజనేయ స్వామి ఆలయం పునర్ నిర్మాణం చేసి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. జడ్పీటీసీ నీరటి తన్విరాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రావణ్‌గౌడ్, వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కోడూరి సత్యనందం, చంద్రచారి, శ్రీనివాస్‌రెడ్డి, కర్రె నర్సింహ, నరేశ్‌గౌడ్‌తో పాటు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.